# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం. 25 తేది.17-11-2020

కామ్రేడ్,

ఈ సంవత్సరము జనవరి నెల తరువాత సర్క్యులర్లు విడుదల చేయలేదు. కారణం మీకందరికి తెలుసు. మీరందరూ అర్థం చేసుకొని ఉంటారు. కోవిడ్-19 కరోనా మహమ్మారి దేశాన్ని కుదిపివేసింది, లక్షల మంది మరణించారు. బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులు కూడా కొందరు మరణించినారని తెలిసినది, మరి కొందరు ఇంకా దాని బారినపడి ఆర్థికంగా ఇబ్బందులపాలు అవుతున్నారు. వారందరు తొందరగా కోలుకోవాలని ఆశిస్తున్నాము. కోవిడ్ -19 వల్ల ఆర్థిక రంగాలు కుదేలైనాయి. అభివృద్ధి అన్ని రంగాలలో దెబ్బతిన్నది. ఇప్పుడు కొంచెం నయంగా వున్నదని అనుకుంటున్నాము. కానీ చలి తీవ్రత పెరిగితే కరోనా కూడా పెరుగుతుందని పత్రికలలో చదువుచున్నాము. ఈ కాలంలో కూడా మన ఆర్.ఎం.లు., టి.ఎం.లు, ఓ.ఎస్.లు, మరియు ఇంజనీర్లు బయపడకుండా సాధ్యమైనంత వరకు ప్రజలకు సేవలందిస్తున్నారు. పైవారు వారానికి మూడు, లేక నాలుగు రోజులు ఆఫీసులకు వస్తుంటే, క్రిందివారు మాత్రం రెగ్యులర్‌గా డ్యూటీలు చేస్తున్నారు. వారందరికీ వందనములు. అయినా కామ్రేడ్ అజాగ్రత్తగా వుండవద్దని మనవి. కరోనా సమయంలో కూడా మన ఎ.సి.ఎస్. గారైన కా॥ఎన్. వెంకటేశ్వర్లు మన వెబ్‌సైట్‌ను ప్రతి రోజూ అప్‌డేట్ చేస్తూ, సమాచారాలు అందిస్తున్నారు. వారికి ధన్యవాదములు.

తేది. 26-11-2020న దేశంలోని 10 కార్మిక సంఘాలు ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చినవి. ఎన్.ఎఫ్.టి.ఇ.,బి.ఎస్.ఎన్.ఎల్. కూడా ఆ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించినది. కావున తామందరు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము. దీనికి ముఖ్యకారణం కేంద్ర ప్రభుత్వం 2018లో బి.ఎస్.ఎన్.ఎల్‌.లో రివైవల్ ప్లాన్ తెచ్చి 4 జి ని ఇస్తామని చెప్పినది. దాని పేరుతో వి.ఆర్.ఎస్. తెచ్చి 80,000 మంది ఉద్యోగులను ఇంటికి పంపించినది. అంటే వారనుకున్నది చేసుకున్నారు. మనము మోసపోయాము. కానీ ప్రైవేట్ వారికి అన్ని వసతులు కల్పిస్తూ, లాభాలతో నడిచే పి.ఎస్.యు.లను కూడా మూసివేయుటకు తలుపులు తెరిచింది. కావున కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు మరియు పబ్లిక్ సెక్టార్లను మూసివేయాలనే దానిని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న 8 సంఘాలు ఈ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించినాయి.

తేది. 24-11-2020న ఎన్.ఎఫ్.పి.టి.ఇ./ఎన్.ఎఫ్.టి. పుట్టి 66 సంవత్సరాలు పూర్తి చేసుకొని 67న సంవత్సరంలోనికి అడుగుపెడుతోంది. కావున మన యూనియన్ చేసిన విజయాలు అందరికీ తెలియజేస్తూ, మన జెండాను ఎగురవేయాలని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అక్టోబర్ నుండి పెరిగిన ఐ.డి.ఎ.(5.5%) పై ఇంకా డి.పి.ఇ. నుండి ఆర్డర్లు వెలువడలేదు. ఐ.డి.ఎ ఆర్డర్ విడుదల చేయించుటకు మన కేంద్ర యూనియన్ సంబంధిత అధికారులతో మాట్లాడుచున్నది. తొందరగా పరిష్కారం కాగలదని ఆశిద్దాం. ఇది 240 కెంపనీలకు కూడా వర్తిస్తుంది, గుర్తించాలి.

గత రెండేళ్ళ నుండి బి.ఎస్.ఎన్.ఎల్.లో ప్రమోషన్ల గూర్చి పరీక్షలు జరుగుటలేదు. వి.ఆర్.ఎస్.లో 80 వేల మంది వెళ్ళినారు. వారితో పాటు ఆ పోస్టులు కూడా వెళ్ళిపోయినవి. మరి ఇప్పుడు పరీక్ష జరపాలంటే ఖాళీలను లెక్కగట్టి బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు అప్రూవల్ తీసుకున్న తరువాత ఆర్.ఎం. నుండి టి.టి., టి.టి. నుండి జె.ఇ, మరియు జె.ఇ నుండి జె.టి.ఓ. పరీక్షలు జరుపుతామని అధికారులు తెలుపుతున్నారు.

బి.ఎస్.ఎన్.ఎల్.ఎ.లో బిజినెస్ ఏరియా పద్ధతి వచ్చింది. దీనివలన రెండు ఎస్.ఎస్.ఎ.లు ఒకటిగా వుంటాయి. తెలంగాణాలో 5 బిజినెస్ ఏరియాలుగా గుర్తించబడ్డాయి. దీని వలన అభివృద్ధి ఏమో గానీ, సభ్యుల సమస్యలు కొన్ని రాగలవని తెలుస్తున్నాయి. దీనిపై కేంద్ర యూనియన్ అధికారులతో చర్చలు జరుపుతోంది.

వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన వారికి 8% ఎక్స్‌గ్రేషియాను డి.ఒ.టి. ఇంకా విడుదల చేయలేదు. దానికి కారణం సర్కిల్ల నుండి డి.ఓ.టి. కోరిన వివరాలు రానందువలన ఆలస్యం జరుగుతున్నది.

తేది. 03-11-2020 మహబూబ్‌నగర్ జిల్లా వార్షిక సమావేశం జరిగింది. కా॥ కె. రాజరత్నం జిల్లా అధ్యక్షులుగా, కా॥ పి. ఆంజనేయులు జిల్లా కార్యదర్శిగా, కా॥ ఎ. శ్రీనివాస్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైనారు. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శులు హాజరై కొత్త కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర వార్షిక సమావేశాలు ఎప్రిల్ నెలలో జరగవలసి వుండెను. కరోనా కారణం వలన అవి జరగలేదు. కరోనా తగ్గుముఖం అవుతే జనవరి, ఫిబ్రవరి 2021 లో నల్గొండ జిల్లాలో జరుపుటకు ప్రయత్నిస్తున్నాము సహకరించగలరు.

80 వేల మంది ఉద్యోగులు వి.ఆర్.ఎస్.లోకి వెళ్ళిన తరువాత అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు బి.ఎస్.ఎన్.ఎల్. టెలిఫోన్లు వాడాలని ప్రభుత్వం తెలియజేసింది. మరి ఈ ఆర్డర్లు అమలు అవుతాయా లేక ఇది కంటి తుడుపు మాత్రమేనా?

బ్రాంచీల వివరాలు లేని కారణంగా (నిజామాబాద్ జిల్లా మినహా) సర్క్యులర్‌ను జిల్లా కార్యదర్శులకు పంపుతున్నాము. గుర్తించాలి. మీ జిల్లాలోని బ్రాంచ్‌ల వివరాలు సభ్యుల సంఖ్యను సర్కిల్ యూనియన్‌కు తెలియజేయ ప్రార్థన.

ఏ. రాజమౌళి

సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.యు.టి.ఎస్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**